# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 321 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.18.03.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కలమే నా ఆయుధం – న్యాయమే నా ధ్యేయం!

-చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

(జర్నలిజం గౌరవ గీతం)

కలమే నా ఆయుధం– కలమే నా గళం,
నిజం కోసం పోరాడే నాకది శరణం!
అవినీతి పాలనను చీల్చే నిప్పు,
ప్రజల గుండెల గూడు బిగిసిన దీపం!
ఓ జర్నలిస్టా!
నీ కలం మరువకు నీ వ్రతం,
న్యాయం నిలిపే గంభీర సంకల్పం!
మదిమీద దళితమైన ధర్మమే,
ప్రజల గుండెల ధైర్యమే!
"నిజమే నది – నా శ్వాస నది,
నీతి నినదమే నా జీవన వ్రతం!"
ఓ కలమే, కదలరా?
నీ అక్షరమే సత్య సాక్షిగా!
కుల మతం గాలి పాటిగా,
స్వేచ్ఛ విలువే బలమైన కటకంగా!
వెన్నుపోటు రాజకీయ గాలులలో,
నీ కలం నిలబడాలి!
సత్యాన్ని నదిలా పారించాలి,
ప్రజల భవిష్యత్తును బతికించాలి!
ఒక వార్త – చరిత్రను తిరగరాయగలదు,
ఒక మాట – పాలకులను నిలదీయగలదు,
నిజం కోరే కలం ఎప్పటికీ గెలుస్తుంది,
ధర్మానికి అడ్డుకట్ట వేసినవాళ్లు తలవంచుతారు!
"ధనమే లక్ష్యమని మాయం చేసే,
ఆ శకుని మంత్రగత్తెలు మసయిపోతాయి!"
నిర్భయంగా నిలిచే కలమే విజయ చిహ్నం,
స్వార్థాలకు తలొగ్గని జర్నలిస్టే ప్రజా రత్నం!
నిప్పులా రాతి భేదించే ధైర్యం,
అవినీతి తెరల చీల్చే మహాశూర్యం!
"కుల మతాల కంచెలను క్రూరంగా తొలగించి,
ప్రజల గుండె చప్పుడే శబ్దంగా వినిపించాలి!"
కలమే ఆయుధం – అది ప్రజల హక్కు,
జర్నలిజం ఒక పోరాట దీప్తి!
నిజాయితీ
ధర్మమే జీవన నూతనం,
ప్రజల గుండెలో వెలుగించే దీపం!
"సత్యమే నా బలం – కలమే నా శక్తి,
ప్రజల హక్కులే నా ధ్యేయ లక్ష్యం!"

## సిరా చుక్కకు సంకెళ్లు వేయగలరా?

### ప్రజాస్వామ్యానికి బంధనా..?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

తెలంగాణ అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులపై చేసిన విమర్శలు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. "ఎవరు నిజమైన జర్నలిస్టులు..? ఎవరు నకిలీ జర్నలిస్టులు..?" అంటూ చేసిన వ్యాఖ్యలు స్వేచ్ఛా హక్కులపై అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయి.

అంతేకాక, ముఖ్యమంత్రి మాటల వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి?

మీడియాపై నిర్బంధం విధించాలనుకుంటున్నారా..?

పాత్రికేయుల గొంతును నొక్కే కుట్ర ఏదైనా జరుగుతోందా..?

లేక ప్రజాస్వామ్యాన్ని ప్రక్షాళన చేయాలనే కొత్త సిద్ధాంతం తెరపైకి తెస్తున్నారా..?

జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంబం. అది ధ్వంసమైతే ప్రజాస్వామ్యమనే భవనం నిలబడగలదా?

సత్యం వెలుగులోకి తేవడమే పాపమా..?

జర్నలిజం అంటే వాస్తవాలను విశ్లేషించడం, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపించడం, ప్రజా సమస్యలను ఎండగట్టడం. అలా చేస్తే జర్నలిస్టులపై ఆరోపణలు చేయడం సమంజసమేనా?

"ఒక్క సిరా చుక్క చరిత్రను మార్చగలదు!"

"ఒక్క సిరా చుక్క నియంతల పతనానికి కారణమైంది!"

ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి జర్నలిస్టులపై ఇలా మాట్లాడిన దాఖలా లేదు. అసెంబ్లీ వేదికగా సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మీడియా స్వేచ్ఛపై ముప్పుగా మారుతున్నాయనే భావనను కలిగిస్తున్నాయి.

జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి!

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందించారు.

"మీ గెలుపు వెనుక మా సిరా ఉంది.. ఇప్పుడు అదే సిరాను చీల్చేస్తారా..?"

"సత్యాన్ని వెలుగులోకి తెచ్చిన పాత్రికేయులను భయపెట్టడం ఎవరి ప్రయోజనం?"

జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే, ప్రజాస్వామ్య స్ఫూర్తి పెద్ద సంక్షోభంలో పడిపోతుంది. జర్నలిస్టులకు ముఖ్యమంత్రి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని యూనియన్ డిమాండ్ చేసింది. లేకపోతే ఉద్యమ బాట తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

ప్రజల తీర్పు తుదిరాతగా మారుతుంది!

"స్వేచ్ఛను అణచే పాలన ఎప్పుడూ నిలవలేదు!"

"సత్యం నిలుస్తది – అసత్యం కూలిపోతది!"

ప్రభుత్వాలు మారతాయి.. నాయకులు మారతారు.. కానీ చరిత్రను మార్చిన సిరా చుక్క ఎప్పటికీ నిలుస్తుంది!


## తెలంగాణ అసెంబ్లీ ముందుకు బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

తెలంగాణ అసెంబ్లీలో ఐదు కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టింది. ఎస్సీ వర్గీకరణకు అవకాశం కల్పిస్తూ బిల్లును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రవేశ పెట్టారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ,పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్శిటీ పేరును సురవరం ప్రతాప్ రెడ్డి పేరు మారుస్తూ, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేస్తూ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఎన్నికలకు ముందు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించింది. దీనికి అనుగుణంగా తెలంగాణ అసెంబ్లీ 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపనుంది. బీసీల రిజర్వేషన్ల అంశం గురించి తేలకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

## రూ.400 కోట్ల పన్నులు చెల్లించాం: అయోధ్య ట్రస్టు



అయోధ్య/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 17

గత ఐదేళ్లలో ప్రభుత్వానికి పన్నుల రూపేణా దాదాపు రూ.400 కోట్లు చెల్లించినట్లు అయోధ్య శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. ఇందులో రూ.270 కోట్లు జీఎస్టీ కాగా, మిగతా రూ.130 కోట్లు ఇతర పన్నులు ఉన్నాయని ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు. ఇటీవల మహా కుంభమేళా సమయంలో 1.26 కోట్ల మంది అయోధ్యను సందర్శించినట్లు తెలిపారు.

## హైదరాబాద్ కు సమంగా వరంగల్ అభివృద్ధి

స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికి 630.27కోట్లతో పలు పనులకు శంకుస్థాపన
ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ కు విమానాశ్రయం
కాజీపేట రైల్వే డివిజనఏర్పాటుకు కృషి
ప్రజాపాలన-ప్రగతి బాట సభలో తెలంగాణ సీఎం

వరంగల్, నివాస్ న్యూస్ మార్చి17

హైదరాబాద్‌తో సమంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతమని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎంతో కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.6500 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శివునిపల్లి కేంద్రం నుంచి విర్చువల్‌గా ప్రారంభించారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన 7 ఆర్టీసీ బస్సులను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 48,717 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీగా 92 కోట్ల 74 లక్షల చెక్కును అందజేశారు. జనగామ జిల్లాలోని 1289 ఎస్ హెచ్ జి.సంఘాలకు 100.93 కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా "ప్రజాపాలన ప్రగతి బాట సభ"లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్



రెడ్డి, ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ. 630.27 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నేడు ప్రారంభించారు. రూ.200 కోట్లతో జాఫర్‌గఢ్ మండలంలోని కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ రూ.45. 5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవల్ ఆఫీస్ కాంప్లెక్స్ రూ.148.76 కోట్లతో దేవాదుల రెండో దశ, ఆర్.ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ లైనింగ్ పనులు 512 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పలు రహదారుల విస్తరణ, సబ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అబూ ఖతల్ హతం?





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి17

ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అబూ ఖతల్ సింఘి పాకిస్తాన్‌లో హతమయ్యాడు. ఈ ఘటన శనివారం రాత్రి 8 గంటలకు అబూ ఖతల్‌ను ఉరితీశారు. అతను భారత్ లో దాడులకు పాల్పడ్డాడు. అతన్ని వాంటెడ్‌గా ప్రకటించింది. అబూ ఖతల్.. హాఫీజ్ సయీద్ కు సన్నిహితుడిగా గుర్తించబడ్డాడు. జమ్మూ కాశ్మీర్‌లోని రియాసిలోని శివ-ఖోడి ఆలయం నుంచి తిరిగి వస్తున్న యాత్రికుల బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడికి అబూ ఖతల్ ప్రధాన సూత్రధారి. 2023 సంవత్సరంలో రాజౌరి దాడికి కూడా అబూ ఖతల్ బాధ్యత వహించాడు. సింఘి జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన అనేక ఉగ్రవాద దాడులకు ప్రధాన సూత్రధారి. ఇటీవలి కాలంలో పాకిస్తాన్ లో భారత వ్యతిరేక సంఘటనలకు పాల్పడిన చాలా మంది వ్యక్తులు మరణించారు. కొన్ని రోజుల క్రితం లష్కర్ టాప్ కమాండర్ రియాజ్ అహ్మద్ అలియాస్ ఖాసిం హతమయ్యాడు.

## కొద్ది గంటల్లో భూమి మీదకు సునీతా విలియమ్స్





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 17

అంతరిక్షంలో 9 నెలలపాటు చిక్కుకుపోయిన భారత సంతతి ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్.. మరికొద్ది గంటల్లోనే భూమికి చేరుకోనున్నారు. మరికొన్ని గంటల్లో స్పేస్ నుంచి సునీత విలియమ్స్ తిరుగుపయనం ప్రారంభం కానుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు సునీతావిలియమ్స్ భూమ్మీద ల్యాండ్ కానుందని నాసా వెల్లడించింది.

## దక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యం కావాలి

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి17

హైదరాబాద్ : కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు క్రమంలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యంగా ఉండేలా నియోజకవర్గాల పునర్విభజన ఉండాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనపై సోమవారం అసెంబ్లీ ఆవరణలోని కమిటీ హాల్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ, ఎంఐఎం, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు పాల్గొని వారి అభిప్రాయాలు తెలియజేశారు. 'నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు ప్రధానంగా తెలంగాణ నష్టపోతుంది. ఈ ప్రమాదాన్ని



ఎలా ఎదుర్కోవాలి' అనే అంశంపై చర్చలు, ఆలోచనలు చేయాలని సమావేశానికి హాజరైన రాజకీయ పక్షాలను డిప్యూటీ సీఎం కోరారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

నేడు తెలంగాణ అసెంబ్లీలో ఐదు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మరో బిల్లును ప్రవేశపెట్టారు. వీటితో పాటు.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, దేవాదాయ చట్ట సవరణ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వీటి కంటే ముందు అసెంబ్లీ సమావే శాల్లో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. సభ నుంచి ఏఐఎంఐఎం సభ్యులు వాకౌట్ చేశారు. స్పీకర్ నడుపుతున్న సభ తీరును వారు నిరసిస్తూ.. వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఇది గాంధీభవన్ కాదని.. అసెంబ్లీని అసెంబ్లీ గా నడపాలని ఎంఐఎం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు.. పలు ప్రశ్నలపై మంత్రి సీతక్క సమాధానాలు చెప్పారు.

అసెంబ్లీలో ఐదు కీలక బిల్లులు ప్రవేశపెట్టిన ప్రభుత్వం..

దుబ్బాక నియోజకవర్గంలో బీసీ హాస్టల్‌లో చోటు చేసుకున్న సంఘటనను తెలంగాణ అసెంబ్లీ లో చర్చించడంపై విమర్శలు, వివాదాలు నెలకొన్నాయి. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఈ ఘటనను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ.. ఆత్మహత్యా యత్నం చేసిన విద్యార్థి గత రెండు రోజులుగా కోమాలో ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటన భయటకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. ప్రభాకర్ రెడ్డి ఈ విషయం పై తీవ్రంగా స్పందిస్తూ..




ప్రభుత్వ పక్షం ఎక్కడా ఈ విషయంలో సహాయం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం

## సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ
## పలు కీలక నిర్ణయాలకు ఆమోదం
## అమరావతి పనులకు పచ్చ జెండా ఊపనున్న కేబినెట్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 17

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీఏ ఆమోదించిన రూ.37,072 కోట్ల టెండర్ల పనులు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15,081 కోట్ల పనులకు ఆమోదం తెలపనుంది. అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించనుంది. 10 సంస్థల ద్వారా వచ్చే రూ.1,21,659 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం



తెలపనుంది. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, ముందుగా 26 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుకు ఆమోదం తెలపనుంది.

# ఆత్మవిశ్వాసంతో హాజరుకండి


## టెన్త్ విద్యార్థులకు మంత్రి సవిత శుభాకాంక్షలు



అమరావతి నివాస్ న్యూస్ మార్చి 17

అమరావతి నేటి మార్చి 17నుంచి జరగబోయే టెన్త్ పరీక్షలకు హాజరుకాబోతున్న బీసీ హాస్టళ్ల విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు ఇతర విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లకు చెందిన విద్యార్థులు హాజరుకాబోతున్న నేపథ్యంలో మంత్రి సవిత ఆల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థి జీవితంలో టెన్త్ పరీక్షలు ఓ మైలురాయన్నారు. ఎంతో ప్రాధాన్యమున్న పదో తరగతి పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికీ లోను కావొద్దని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు హాజరు కావాలని సూచించారు. పది పరీక్షా ఫలితాల్లో ఎప్పటిలాగే ఎంజేపీ స్కూళు ,, బీసీ హాస్టళ్ల విద్యార్థులు సత్తా చాటాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తమ ప్రాంతం గర్వపడేలా ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. జారీచేసిన వారు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యుల వారి కార్యాలయం

# ఉపాధి హామీ సిబ్బంది బదిలీలకు గ్రీన్ సిగ్నల్
## జిల్లాల్లో బదిలీలు డ్వామా పీడీలకు అప్పగింత



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

ఉపాధి సిబ్బంది బదిలీలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణతేజ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉపాధి హామీ పథకం డైరెక్టర్ బదిలీలకు మార్గదర్శకాలు విడుదల చేశారు. జిల్లాల్లో బదిలీలు చేపట్టేందుకు డ్వామా పీడీలకు అనుమతి మంజూరు చేశారు. ఈ నెల 15 నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభించి 20లోపు పూర్తిచేసి, కొత్త ప్రదేశాల్లో 22 నాటికి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధి హామీ పథకంలోని ఎఫ్.టి.ఈ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో పనిచేసే సిబ్బందికి ఆయా జిల్లాల్లో అంతర్గత బదిలీలకు అవకాశం కల్పించారు. డ్వామా కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది ఒకే సీటులో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉంటే వారిని వేరే సీట్లకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబరు 30 నాటికి రిటైర్ కాబోయే సిబ్బందిని మాత్రం బదిలీల నుంచి మినహాయించారు.

# అనారోగ్య సమస్యలతో రైతు ఆత్మహత్య

నివాస్ న్యూస్ ప్రతినిధి

దుబ్బాక : అనారోగ్య సమస్యలు తాళలేక జీవితం మీద విరక్తి చెందిన ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది.ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఇదే గ్రామానికి చెందిన దుడ్డెడ లక్ష్మయ్య (52) వ్యవసాయం చేస్తూ భార్య,పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. పెద్ద ప్రేగుకు సర్జరీ చేయించుకున్నాడు.అయిననూ అనారోగ్య సమస్యలు తక్కువ కాకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు తెలంగాణ వాసులు దుర్మరణం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

అమెరికాలో ఫ్లోరిడాలో కారు ప్రమాదంలో షాద్?నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన సునీత (56), ప్రగతి రెడ్డి (35), పెద్ద కుమారుడు హార్వీన్ (6) మృతి ప్రమాదం సమయంలో కారులో ఉన్న ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి, చిన్న కుమారుడికి గాయాలు.

# ములక్కాత్ కానున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

మధ్యాహ్నం 2 గంటలకు చంచల్ గూడ జైల్లో జర్నలిస్టులు రేవంత్ ట్వీట్స్ కు, తన్వి యాదవ్‌తో ములాఖాత్ కానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్

# తిరుపతిలో ముంతాజ్ హొటల్స్కు వ్యతిరేకంగా స్వామిజీల ధర్నా



తిరుమల నివాస్ న్యూస్ మార్చి 17

తిరుపతిలో ఒబెరాయ్ గ్రూప్కు చెందిన ముంతాజ్ హొటల్స్ నిర్మాణానికి వ్యతిరేకంగా స్వామిజీలు ఆందోళనలు చేస్తున్నారు. భూ కేటాయింపులు రద్దు చేయాలని, ఇప్పటివరకు నిర్మించిన భాగాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలిపిరిలో దీక్ష ప్రారంభించిన స్వామిజీలు పాదయాత్రగా తిరుమలకు వెళ్లనున్నారు. కాగా తిరుపతి సమీపంలోని పేరూరు వద్ద 20 ఎకరాలను 60 ఏళ్ల పాటు లీజుకు ఇస్తూ 2022లో ప్రభుత్వం జీవో ఇచ్చింది.

# హాస్టల్ ల నిర్వహణ గాలికొదిలేశారు..!

దుబ్బాక :రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ల నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దుబ్బాక మండలం హబ్సిపూర్ మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో గత రెండ్రోజుల కిందట ఓ బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా.. రెండు రోజులపాటు కోమాలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్

నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్

చెన్నారావుపేట మండలంలోని, అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సందర్శించి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్ సీసీ ని ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిద్యవేత్తలుగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుంది. ఈ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది.ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నర్సంపేట భారతీయ





జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్ మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ, కాటి హరీష్, మామిడాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు జరిగింది

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

రాజకీయాలు కలుషిత మయ్యాయో రాజకీయ నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరు పై యూనివర్సిటీ లు, సంస్థలు ఉంటే.. పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానిని పరిష్కరించేందుకు రాష్ట్రంలోని యూనివర్సి టీలు, సంస్థలకు తెలంగాణ కు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన తరుణంలో అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రం లో అనేక యూనివర్సిటీల కు పేర్లు మార్చుకున్నాం. పరిపాలన సౌలభ్యం కోసమే కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహా రావు, కాళోజీ నారాయణ రావు పేర్లు పెట్టుకున్నామని గుర్తు చేశారు. అదే ఒరవడిలో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెడుతున్నట్టు వెల్లడించారు. తెలంగాణ సమాజానికి ఆయన ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు



మార్చడం ఎవ్వరికీ వ్యతిరేకి కాదు. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలను కోవడం సరికాదు అన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి లేఖ రాస్తానని ప్రతిపాదిం చారు సీఎం రేవంత్ రెడ్డి.

# హర్ష సాయిపైనా కేసు శ్యామలను మరచిపోతారా ?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న కారణంగా పలువురు యూట్యూబర్లు, ఇన్ ఫ్లూయన్సర్లపై కేసులు పెడుతున్నారు. విశాఖలో లోకల్ బాయ్ నానిని జైలుకు పంపారు. ఇప్పుడు హైదరాబాద్ హర్ష సాయిపైనా కేసులు పెట్టారు. పేదలకు సాయం చేస్తున్నట్లుగా పబ్లిసిటీ చేసుకుని యూట్యూబర్ గా ఫాలోయింగ్ పెంచుకున్న హర్ష సాయి .. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయడం ద్వారా పెద్ద ఎత్తున డబ్బు సంపాదించినట్లుగా తెలుస్తోంది. పైగా తాను చేయకపోతే వేరే వారు చేస్తారని సమర్థించుకున్నాడు. ఈ క్రమంలో పలువురు హర్షసాయి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఇంతకు ముందు ఓ సినిమా హీరోయిన్ ఫిర్యాదు చేయడంతో ఆయన పారిపోయి..బెయిల్ వచ్చాక బయటకు వచ్చారు. ఇప్పుడు కూడా పారిపోతారో లొంగిపోతారో చూడాల్సి ఉంది. ఇప్పటికే బయ్యా సన్నీ యాదవ్ అనే యూట్యూబర్ పై కూడా కేసులు నమోదయ్యాయి. ఆయన పరారీలో ఉన్నారు. అరెస్టు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. ఈ లిస్టులో బెట్టింగ్ యాప్స్ ను



ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలు ఉన్నారు. ప్రస్తుతం వైసీపీ అధికార ప్రతినిధిగా చెలామణి అవుతున్న శ్యామల కూడా పెద్ద ఎత్తున బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసి డబ్బులు సంపాదించారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజకీయ అండ లేని వారిపైనే కేసులు పెడతారా.. శ్యామల లాంటి వారు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే పట్టించుకోరా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. శ్యామలపై కూడా కేసు నమోదు చేయక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

# రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభ కార్యక్రమం



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- మార్చి 17:-**

స్క్రోలింగ్ పాయింట్స్ .. రాజీవ్ గాంధీ పేరు ఆనాటి నుంచి ఈనాటి వరకు యువత గుండెల్లో మారుమ్రోగుతునే ఉంటుంది యువతకు ఉద్యోగాలు ఇచ్చాం..ఉపాధి కల్పిస్తున్నాం స్వయం ఉపాధి కింద నిరుద్యోగ యువతకు 3 లక్షల ఆర్థిక సాయం ఉద్యోగ కల్పన లో కాంగ్రెస్ మార్క్ పాలన ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పాలన సాగుతోంది రాజీవ్ యువ వికాసం పథకం తో యువతకు భారీగా స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధికి అవకాశాలు కల్పిస్తోంది

# పార్టీ కమిటీలను వెంటనే నియమించాలిసజ్జల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 17**

ఏపీలోని ప్రతి నియోజకవర్గంలో పార్టీ కమిటీల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగడానికి వీల్లేదని సజ్జల అన్నారు. ఇందుకోసం పార్టీ సెంట్రల్ ఆఫీసులో జనరల్ సెక్రటరీలు, రీజనల్ కో ఆర్డినేటర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. కమిటీ ఏర్పాట్లపై పార్టీ అధినేత జగన్ దృష్టి పెట్టారని, జిల్లా అధ్యక్షులు వెంటనే వీటిపై స్పందించాలని ఆయన సూచించారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 24వ రోజు రెస్క్యూ ఆపరేషన్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17**

ఇంకా లభించని గల్లంతైన ఏడుగురి ఆచూకీ క్యాడవర్ డాగ్స్ బృందం గుర్తించిన.. డీ2 నుంచి డీ1 ప్రాంతాల్లో కొనసాగుతున్న తవ్వకాలు టీబీఎం మెషీన్ శకలాలను కట్ చేస్తున్న సిబ్బంది టన్నెల్‌లో ఇంకా మొదలుకాని రోబో సేవలు

# సిద్ధ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా.ఉచిత సమూహిక వివాహాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం నేరడగం గ్రామంలోని పశ్చిమాద్రి సంస్థాన. విరక్త మఠం. సిద్ధ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పంచమి సిద్ధ సిద్ధ లింగం స్వామి ఆధ్వర్యంలో సోమవారం 14 జంటలు ఉచిత సా మూహిక వివాహాలను జరిపించారు సా మూహిక వివాహాలకు ముఖ్య అతిథిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఉచిత వివాహాలు చేయడం ఎంతో అభినందనీయమని సిద్ధ లింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17**

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మార్చి 2025 – నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ? 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది నిరుద్యోగిత రేటును తగ్గించండి. స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి. సామాజిక–ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క మాట్లాడుతూ, "ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి" అని అన్నారు కావున ములుగు జిల్లా లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియచేయాలని మంత్రి అన్నారు

# పాల్వంచలో శ్రీనివాస గిరి (గుట్ట)సంకీర్తన కరపత్రం ఆవిష్కరణ

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం లో భాగంగా మహిళా భక్తులచే పసుపు కొట్టి స్వామివారి కల్యాణ తలంబ్రాలు కలుపుట, కళ్యాణ విశేషాలతో వీడియో టీజర్ ఆవిష్కరణ, శ్రీనివాసగిరి సంకీర్తన కరపత్రం ఆవిష్కరణ ఆదివారం నాడు పాల్వంచ లోని శ్రీనివాసగిరి గుట్ట వద్ద వైభవంగా జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం నందు శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఈనెల మార్చి 24 నుండి మార్చి 27వ తేదీ వరకు జరుగు వార్షిక కళ్యాణంలో భాగంగా మార్చి 25న జరిగే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణమహోత్సవం కొరకు మంగళ వాయిద్యాలతో,మామిడి తోరణాల సాక్షిగా ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ అర్చకులు ఆరుట్ల ఫణి రాజాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాల తో పూజలు నిర్వహించి సంప్రదాయ బద్ధంగా పాల్వంచ పట్టణంలోని సుమారు 800 నుండి1000 మంది ముత్తయిదువులతో పసుపు కొట్టి స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలపడం జరిగింది. అదేవిధంగా స్వామి కళ్యాణ విశేషాన్ని తెలుపు వీడియో టీజర్ ను దేవినేని రోజా రమణి (వికాస తరంగణి జిల్లా అధ్యక్షురాలు) చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల 22న జరుగు శ్రీనివాసగిరి సంకీర్తన కరపత్రాన్ని కంచర్ల భార్గవ్– శ్రావ్య మరియు బుగ్గ వీటి ఫణీంద్రబాబు– విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భక్త సమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణాచార్యులు ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము సమన్వయకర్త ఊకే భద్రయ్య గౌరవ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ కోశాధికారి తాటికొండ శ్రీలత ఉపాధ్యక్షులు పిట్టా లక్ష్మిరెడ్డి సలహా మండలి సభ్యులు వంకదారు నరసింహ కుమార్, బండి వెంకటేశ్వర్లు, కంటాల వెంకటేశ్వర్రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మిట్టపల్లి నరసింహారావు కిలారు పురుషోత్తం పుర ప్రముఖులు జమ్ముల సీతారామరెడ్డి, లింగా రమేష్ ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్ సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్ కార్యదర్శులు గడ్డం వెంకటసుబ్బయ్య, చనుమోలు శ్రీనివాసరావు భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు సేవాదళ్ సభ్యులు మరియు పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారని ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తొమ్మిదో రోజుకు చేరిన పరీక్షలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** శ్వారావుపేట: ఈ నెల 5 వ తేది ప్రారంభం అయిన పరీక్షలు సోమవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరాయి. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ముస్లిం మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల, వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల ల్లో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో ఈ మూడూ కళాశాల తో పాటు దమ్మపేట మండలంలోని మందలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల, దమ్మపేట లోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాల,అంకంపాలెం గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ మూడు కేంద్రాల్లో, ఆరు కళాశాల లు నుండి ప్రథమ సంవత్సరం భౌతికశాస్త్రం,ఎకనామిక్స్,వృత్తి విద్యా కోర్సుల పరీక్షలకు 838 మంది హజరు కావాల్సి ఉండగా 787 మంది హాజరు అయ్యారు.51 మంది పరీక్షలకు డుమ్మా కొట్టారు. ఆయా పరీక్షల కేంద్రాలకు సీఎస్ (చీఫ్ సూపరింటెండెంట్),డీఓ(డిపార్ట్ మెంట్ ఆఫీసర్) ,కస్టోడియన్ లుగా అల్లు అనిత, జెడ్.ఉషా రత్నం, కే.రవీంద్రబాబు, ఎం.ఝాన్సీ లక్ష్మి, బి.సంగీత, బి.కుమారస్వామి, డి.నరసింహారావులు విధులు నిర్వహిస్తున్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈసీ చైర్మన్, డీఐఈఓ హెచ్.వెంకటేశ్వరరావు మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసారు

# మీ ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

**భద్రాచలం నివాస్ న్యూస్ మార్చి 17**

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హెూం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది. తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ వెబ్‌సైట్ tgsrtclogistics.co.in లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హెూం డెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో



పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040–69440069, 040–69440000ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీ మునిశేఖర్, సీటీఎం( కమర్షియల్) శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నివాస్ న్యూస్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మగనూర్ మండల.తాసిల్దార్ కార్యాలయం దగ్గర.ధర్నా అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాగనూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కులతో ఎట్టి చాకిరీ చేయించుకుంటున్నది. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారం లోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి పిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలోనే ఆశలకు కనీస వేతనాలు



పెంచాలని పిక్స్ వేతనం 18000 ఇవ్వాలని , ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ!! 5 లక్షలు చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మాట్లాడడం జరిగింది . పి హెచ్ సి పరిధిలో ఆశల లెప్రసి 2022 నుండి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలి. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ పారిజాత అనంతమ్మ పద్మ సుగుణ అనురాధ సావిత్రమ్మ 30 మంది ఆశ వర్కర్లు పాల్గొనారు

# ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు.

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ మేడ్చల్ జిల్లా : కీసర మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం 07 వ రోజు నిరాహార దీక్షలు జరుగుతుందన నేపథ్యంలో ఈ దీక్ష శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు ,టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టాలు , నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అన్నారు.వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు.కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ కాపాడుకున్నారని అన్నారు.కొంతమంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు విదుల్చితున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ



మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తుడుం బాలరాజు , చినింగని సుధాకర్ , ఎంకిరల నర్సింగ్ రావు , అరవింద్ , ఏనూతుల నగేష్ , మీసాల భాస్కర్ పొడగోళ్ళ రవి , పుంద్రు పవన్ ,దానోళ్ల అభి , పుంద్రు మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

# రూ.ఐదు లక్షల గంజాయి పట్టివేత

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17 ఒరిస్సా నుంచి ముంబాయికి 10 కేజీల గంజాయి అక్రమ రవాణా.. ఘట్కేసర్ లో స్వాధీనం. ఇద్దరిపై కేసు నమోదు భువనేశ్వర్ నుంచి ముంబాయికి కోణార్క్ రైల్లో అక్రమంగా రవాణవుతున్న 10 కేజీల గంజాయిని సోమవారం హెచ్ టి ఎఫ్ డీ టీమ్ పోలీసులు పట్టుకున్నారు. ఒరిస్సాకు చెందిన దాంపా ప్రధాన్ అనే గంజాయి వ్యాపారీ ముంబాయికి 10 కిలోల గంజాయిని తరలించడానికి నందిగోస నాహక్(21) అనే వ్యక్తి ఎంచుకొని అతడితో 10 కేజీల గంజాయిని తరలించడానికి ఏర్పాటు చేశాడు. భువనేశ్వర్ నుంచి ముంబాయిలో గంజాయి ఇచ్చి వచ్చినందుకు నాహక్‌కు రూ. 15 వేలు ఇస్తానని ఒప్పందాం కుదుర్చుకున్నారు. కోణార్క్ రైల్లో పోలీసుల తనిఖీలు జరుగుతు



న్నాయనే సమాచారంతో కోణార్క్ దిగి కాకతీయ రైలు నా హగ్ ఎక్కాడు. కాకతీయ రైల్లో కూడ తనిఖీలు జరుగుతున్నాయనే భయంతో ఘట్కేసర్ రైల్వే స్టేషన్‌లో గంజాయితో దిగాడు. బ స్సు మార్గంలోకాని.. మరో రైల్లో ముంబాయికి వెలుదామని ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో ఎస్ టి ఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజ్, ఎస్సై జ్యోతి సిబ్బంది పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న రూ. 5 లక్షల విలువ చేసే 10 కేజీలగంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితుడు నందిగోస నాహక్, ఆతడి వద్ద ఉన్న సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌లో కానిస్టేబుళు లేఖాసింగ్, వినోద్, కాశీలు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి కమలాసన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్, డీఎస్పీ తిరుపతి యాదవ్‌లు అభినందించారు.

## పార్లమెంట్, అసెంబ్లీల్లో అరకు కాఫీ స్టాల్స్




ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 17

పార్లమెంట్ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుకు లోకసభ స్పీకర్ ఓం బిర్లా ఇటీవల అనుమతించిన నేపథ్యంలో సోమవారం నుంచి పార్లమెంట్ క్యాంటీన్లో రెండుచోట్ల తాత్కాలికంగా స్టాళ్లను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు గిరిజన సహకార సంస్థ ఎండీ కల్పనాకుమారి వెల్లడించారు. ఈ నెల 28వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నందున అక్కడ కూడా ఒకటి, రెండు రోజుల్లో స్టాల్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.

## వాతావరణ సమతుల్యం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: స్పెషల్ ఆఫీసర్ డి.ఈ తాండ్ర మధుకర్



నివాస్ న్యూస్ పాల్వంచ

బొకేలు వద్దు మొక్కలే ముద్దు, ప్రకృతి హారిత దీక్ష భావితరాలకు రక్ష,వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ కాన్సెప్ట్, ప్రతి ఒక్క ఔషధమే అనే నినాదంతో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వారందరినీ ఆదర్శంగా తీసుకొని ఏ పాఠశాలకి వెళ్లిన ముక్కలే ముద్దు అంటూ ముద్దాడుతూ పోషించే ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలు నాయక్ జిల్లా,రాష్ట్రస్థాయిలో పర్యావరణ పరిరక్షణ సామాజిక సేవ అనే విభాగంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 2024 జాతీయ పురస్కారం, గౌతమ్ బుద్ధ చక్రవర్తి. 2024 పురస్కారాన్ని అందుకున్న విషయం అందరికిహితమే. ఈ నేపథ్యంలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి.ఈ మధుకర్ మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ సిబ్బంది ఆయనను అభినందించి చిరు సన్మానం చేశారు. పర్యావరణ సమతుల్యం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం కాలుష్య నియంత్రణ గల క్లాత్ బ్యాగులను పంపిణీ చేస్తున్నట్లు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఆంగ్ల ఉపాధ్యాయుడు ఐక్య తల్లిదండ్రుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను స్కూల్ లోనికి రానివ్వకుండా బౌన్సర్లతో బయటికి నెట్టివేయిచిన యాజమాన్యం



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్

మేడ్చల్ జిల్లా : కీసర మండలంలోని బొగారం లోని సుమ్మిట్ స్కూల్ యాజమాన్యం వారి స్టాఫ్ విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించిన తీరు బాధాకరం.స్కూల్ ఫీజు బకాయిలు చెల్లించనదుకు గాను విద్యార్థులను క్యాంపస్ లోనికి రానివ్వకుండా బౌన్సర్లతో బయటికి పంపించారని ఆవేదన వ్యక్తం చేసిన పేరెంట్స్.అభం శుభం తెలియని చిన్నారులను బౌన్సర్లతో నెట్టించడం ఏంటని ప్రశ్నిస్తున్న పేరెంట్స్. ఫీజు బకాయిలు చెల్లించిన స్కూల్ యాజమాన్యం ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. కనీసం ప్రోగ్రెస్ రిపోర్ట్ చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ లో అత్యధిక ఫీజులు వసూల్ చేస్తున్న విద్యాశాఖ పట్టించుకోవడం లేదన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ఇలాంటి స్కూల్ ల మామూళ్ల మత్తులో జోగుతున్నార అంటున్నారు.మామూళ్లు కాదు మా రక్తం తాగండి అని పేరెంట్స్ అంటున్నారు.ఇకనైనా విద్యాశాఖ మేల్కొని సుమ్మిట్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారని,ఫీజుల కోసం మామ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.బకాయిలపై విద్యార్థుల కు చెప్పి వాళ్ళని మానసికంగా హింసిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఫీజులు చెల్లించలేదని పిల్లలు అని చూడకుండా ఎండలో నిల్చోబెట్టారని ఆరోపించారు.స్కూల్ యాజమాన్యం స్టాఫ్ పైన గతంలో ఇలాంటి ఆరోపణలు వచ్చిన విద్యాశాఖ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసిన పేరెంట్స్.

## తెలంగాణ సిఫార్సు లేఖలకు టీటీడీ ఆమోదం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 17

తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు గుడ్‌న్యూస్ చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలకు అనుమ తించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవ డం లేదు? అనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లు బాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మె ల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలిం చింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతి స్తారు. ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికే అవకాశం ఉండ నుంది, టీటీడీ తీసుకున్న తాజా నిర్ణయంపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. టిటిడి బోర్డు తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదా లు తెలియజేశారు.

## బేగంపేట రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ. 20.55 కోట్లు

హర్షం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ 17

హైదరాబాద్ నగరంలోని బేగంపేట రైల్వే స్టేషన్ ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం రూ. 20.55 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించనున్నారు. ఈ అభివృద్ధిపై సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, స్టేషన్ ఆధునీకరణ ద్వారా ప్రయాణ అనుభవం మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. నగర రవాణా వ్యవస్థకు ఇది కొత్త ఊపునిస్తుందని, మౌలిక వసతుల అభివృద్ధి నగరాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా బేగంపేట రైల్వే స్టేషన్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన కేంద్రంగా మారనుంది.

## మాజీ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి వైవి పిచ్చమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ టీటీడీ చైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 17

వైవి సుబ్బారెడ్డి ని వారి కుటుంబసభ్యులను ఓదార్చుతూ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

## పదవ తరగతి విద్యార్థులు 100% ఫలితాలతో పాస్ కావాలి.

పరీక్షల సమయంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

భయాందోళనలకు గురికాకుండా పరీక్షలకు సిద్ధం కండి: స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్.





పాల్వంచ న్యూస్

పాల్వంచ మండల పరిధిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని (గిరిజన సంక్షేమ బాలుర ఆదర్శ క్రీడా పాఠశాల) నందు సోమవారం పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్, డి.ఇ తాండ్ర మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ సంపూర్ణమైన ఆరోగ్యంతో, ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా పదో తరగతి పరీక్షలు సక్రమంగా రాసి 100% ఫలితాలు తేవాలని ఆకాంక్షించారు. కష్టపడుతూనే ఇష్టపడి చదవాలని, ఉపాధ్యాయుల సలహా సూచనలు నిత్యం పాటించాలని అదేవిధంగా మీరు ఇచ్చే ఫలితాల వల్ల అధికారులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సంతోషపడతారని స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్ అన్నారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత వివిధ కోర్సులలో సీటు సంపాదించడానికి, పై ఉద్యోగాలు పొందడానికి ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ ఫ్లెక్సీ లను చదవి అవగాహన పెంచుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యల్.రామారావు మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి, ఉపాధ్యాయుల సలహా సూచనలు తీసుకొని పదవ తరగతిలో మంచి మార్కులతో పాస్ కావాలని కోరారు. అదేవిధంగా ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం పోలేబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ పాఠశాల హెచ్ఎం, వార్డెన్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ "విజయీభవ" అని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు స్పెషల్ ఆఫీసర్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ శంకర్,రమాదేవి, సుబ్రహ్మణ్యం,స్వరూప రాణి, యం.బాలు,ఎస్.బాలు,సతీష్ కుమార్,భగవాన్ దాస్, పద్మావతమ్మ,కోటేశ్వరరావు, రంధాన్,పాపయ్య,డి కృష్ణ,సూక్య, రవి,విజయమ్మ,శశిజ్ఞత,వెంకన్న, భాస్కర్ శ్రీవిద్య పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గూడెం వారి వివాహ విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి





పటాన్ చేరు: మార్చ్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఐజి సత్యనారాయణ, రోహిన్ రెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి పేరు తెచ్చేలా క్రీడాకారులు తయారుకావాలి




నివాస్ న్యూస్ ప్రతినిధి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత,నిధులు ఇవ్వాలి ఘనంగా ముగిసిన ఏఐవైఎఫ్ భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఈటీ. నర్సింహా,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుబల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత,నిధులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో చివరి రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు వారు అతిధిగా హాజరయ్యారు.ఐదవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ క్రీడలపై పాలకుల తీరు మారాలని అన్నారు, 140కోట్ల జనాభా ఉన్న మనదేశంలో అంతర్జాతీయ క్రీడల్లో మెడల్స్ సాధించడానికి నానా తంటాలు పడుతున్నామని, మనకన్నా చిన్న దేశాలు అంతర్జాతీయ క్రీడల్లో మెడల్స్ ను చాలా సాధారణంగా సాధిస్తున్నారని అన్నారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలు క్రీడలకు ప్రాధాన్యత మరియు అధిక నిధులు కేటాయించడమే అని వారు అన్నారు.కానీ మన దేశంలో క్రీడల్లో రాజకీయ జోక్యం, వివక్షత వంటి కారణాల వలన క్రీడలకు అన్యాయం జరుగుతుందన్నారు. క్రీడలను స్వతంత్రంగా నడిపించాలని వారు డిమాండ్ చేశారు అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ స్థాపన ద్వారా క్రీడలకు, క్రీడాకారులకు మరింత ప్రాధాన్యత ద్వారా ఒలింపిక్స్ లో పతకాల సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.భగత్ సింగ్ పేరిట క్రికెట్ నిర్వహించిన ఏ ఐ వై ఎఫ్ బృందాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, సక్రిభాయి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యారా నరేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్ ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్,మహేష్ పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఖైరతాబాద్ కు చెందిన ఏవి కళాశాల జట్టు విజేత కాగా, ఈసీఐఎల్ కు చెందిన వసుంధర జట్టు రన్నరప్ గా ఉన్నారు. విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

## గుబ్బల మంగమ్మ కు మొక్కులు చెల్లించు కున్న రాబిన్ హుడ్ చిత్ర బృందం

అశ్వారావుపేట :'రాబిన్ హుడ్" చిత్ర బృందం సోమవారం గుబ్బల మంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. ముందుగా మొక్కులు తీర్చుకున్న సినిమా దర్శక హీరోలు వెంకట్ కుడుముల,నితిన్ లు విలేఖర్లతో మాట్లాడారు. ఖచ్చితంగా బ్లాక్ బ్లాస్టర్ గా నిలుస్తుందని చిత్ర నిర్మాత వై.రవి శంకర్ లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 28 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.సినిమా సెన్సార్ వర్క్ నడుస్తుందని, ప్రమోషన్ పనుల్లో ఉన్నామని చెప్పారు.సినిమా చాలా బాగా వచ్చిందని. ప్రేక్షకులు అంచనాలకు మించి సినిమాలో ఉంటుందని ప్రకటించారు. ఆశ్వారావుపేట కు చెందిన వెంకట్ కుడుముల స్వశక్తితో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నాను అని ఇప్పటికే 'చలో', 'భీష్మ' చిత్రాలతో ఇండస్ట్రీలో గుర్తింపు లభించిందని వివరించారు. సినిమా 'రాబిన్ హుడ్'కు ప్రేక్షకులు ఆదరణ తప్పకుండా లభిస్తుందని,వినోదంతో కూడిన ఒక మంచి మెసేజ్ సినిమాలో ఉంటుందని గ్యారంటీ ఇచ్చారు.కుటుంబంతో కలిసి చూడాల్సిన ఒక మంచి సినిమా తీయటం సంతృప్తికరంగా ఉందని స్పష్టం చేశారు. దియేటర్లులోనే సినిమా చూసి విజయం అందించాలని ప్రేక్షకులను కోరారు. చిరంజీవితో నూ సినిమా ఉంటుందని రాబిన్ హుడ్' విడుదల తర్వాత చిరంజీవిని కలవ నున్నట్లు తెలిపారు. మున్నూరు కాపు సంఘం నేతలు వెంకీని శాలువాతో సత్కరించారు. అశ్వారావుపేట మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# 11 మంది యూట్యూబర్లపై సిటీ పోలీసుల కేసు నమోదు.




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 15

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేస్తున్న యూట్యూబర్లపై కేసులు.. హర్షసాయి, విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్, రీతు చౌదరి, టేస్టీ తేజ, అజయ్, కి రణ్ గౌడ్, బయ్యా సన్నీ యాదవ్, సుధీర్ రాజులపై కేసులు నమోదు.. వ్యూస్ కోసం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్లు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి డబ్బులు తీసుకుంటున్న యూట్యూబర్లు..

# ప్రజావాణి కార్యక్రమంలో 73 ఫిర్యాదులు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (73) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే కాకుండా మున్సిపాలిటి, మండల స్థాయి కార్యాలయాలలో వచ్చే దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కును సెయిల్లో విలీనం చేయాలి సొంతగనులు కేటాయించాలి




గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 17

విశాఖ ఉక్కు సెయిల్లో విలీనం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 1495 వ రోజుకు చేరుకున్నాయి దీక్షను ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు ఎన్ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దోరణి చూస్తుంటే భారతదేశంలో పబ్లిక్ సెక్టార్ అనేది లేకుండా చేయటమే మోడీ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం దేశ సంపదను కార్పొరేటర్ శక్తులకు అప్పజెప్పి కార్మిక చట్టాలను కాలరాయాలని చూస్తుంది దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థల కార్మికులందరూ ఏకమై కార్మిక ప్రయోజనాల కాపాడుకోకపోతే భావితరాల జీవితాలు అంధకారమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ గుత్తేదారులకు అప్పజెప్పడమే కూటమి ప్రభుత్వం తాలూకా వ్యూహం అని దీక్షా శిబిరంలో కూర్చున్న కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు.

# పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు



సీతానగరం నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చ్ 17 రాష్ట్రవ్యాప్తంగా: రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాసి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు చాలా కీలకం. ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సుల్లో చేరి, ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావడం సహజం. అయితే, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయడం చాలా ముఖ్యం. పరీక్షలకు వెళ్లే ముందు విద్యార్థులు తమకు అవసరమైన అన్ని వస్తువులను సిద్ధం చేసుకోవాలి. హాల్ టికెట్, పెన్నులు, పెన్సిళ్లు వంటివి మరచిపోకుండా చూసుకోవాలి. పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవడం చాలా ముఖ్యం. ఆలస్యంగా వెళ్లడం వల్ల ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. పరీక్ష హాల్లో ప్రశాంతంగా కూర్చొని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదవాలి. తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయాలి. సమాధానాలు రాసేటప్పుడు స్పష్టంగా, శుభ్రంగా రాయాలి. తప్పులు లేకుండా చూసుకోవాలి. సమయం సరిపోకపోతే, తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాయాలి. తెలియని ప్రశ్నలకు సమయం వృథా చేయకూడదు. పరీక్ష పూర్తయిన తర్వాత, సమాధాన పత్రాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.

పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఈ కింది విషయాలను గుర్తుంచుకోవాలి:

ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి.

సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.

తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయాలి.

సమాధానాలు స్పష్టంగా, శుభ్రంగా రాయాలి.

సమయం సరిపోకపోతే, తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాయాలి.

పరీక్ష పూర్తయిన తర్వాత, సమాధాన పత్రాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.

విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పలివెల వీరబాబు ఆకాంక్షించారు.

# రాజానగరం యువతకు ఉద్యోగ అవకాశాలు

## పరిశ్రమలు తీసుకురావాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ డిమాండ్



సీతానగరం నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చు 17 రాజానగరం నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకురావాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అసెంబ్లీలో గళమెత్తారు. రాజానగరం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, దీనిని పరిష్కరించడానికి పరిశ్రమల స్థాపన అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం ఉందని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పరిశ్రమల స్థాపనతో పాటు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఎమ్మెల్యే సూచించారు. ఈ అంశంపై ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# తెనాలిలో ముగిసిన అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



తెనాలి.నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 17, అమరావతి కాలనీలో కొలువైన శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి.వారం రోజులుగా ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తూ స్వామి అమ్మ వార్లకు విశేష పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. చివరి రోజు మహా పూర్ణాహుతి, వసంతోత్సవం ఎంతో వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొనగా, మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు


# ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గులాబి గుడ్డ బ్యానర్

## నాటి గులాబీ జెండాను భద్రంగా దాచిపెట్టిన మాజీ ఎమ్మెల్యే పెద్ది




నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్/ నర్సంపేట తొలి జెండా యాదిలో... జెండా పై రైతునాగలి 25 ఏండ్ల లోకల్ జెండా రజతోత్సవ గులాబీ జెండా కేసీఆర్ పార్లమెంటరీ పంథా పోరాటానికి జై కొట్టిన మహాజనం పార్టీ ఆవిర్భవానంతర మొదటి ఎన్నికల్లో జయకేతనం తెలంగాణ సాధనకు స్థానిక ఎన్నికలతో ముందడుగేసిన టీ ఆర్ ఎస్ రైతు నాగలి గుర్తు తో స్థానిక సంస్థల ఎన్నికల్లోకి ఉద్యమం టీ ఆర్ ఎస్ తొలిపోటీ లో 82 జిల్లా పరిషత్ సభ్యులు వందలాది ఎంపీటీసీ లు జయకేతనం నాటినుంచి 25 యేండ్లపాటు తిరుగులేని మహోజ్వల ప్రస్థానం ఫలించిన ఉద్యమ రథసారథి దార్శనికత నాటి గులాబీ జెండాను భద్రంగా దాసిన పెద్ది నర్సంపేట నల్లబెల్లి నుంచి జడ్పీటీసీ గా పోటీ చేసిన బ్యానర్ సోమవారం నాడు అధినేత తో పునరావిష్కరణ నాడు పార్లమెంటరీ పంథా ఉద్యమస్ఫూర్తిని రగిలించిన గులాబీ గుడ్డ బ్యానర్ నాటి తొలిరోజులను గుర్తుచేసిన మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి పెద్ది ని అభినందించిన అధినేత రజతోత్సవ వేడుకల సందర్భంగా మరోసారి పార్లమెంటరీ పంథా ఉ ద్యమ జ్ఞాపకాలు గుర్తు చేసిన నాటి టీ ఆర్ ఎస్ రైతు నాగలి గులాబీ జెండా టీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం 27 ఏప్రిల్ 2001 లో జరిగింది. ఆవిర్భవించిన రెండు నెలల్లోనే ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినాయి. తెలంగాణ సాధన లక్ష్యంగా ఉద్యమ సారథి కేసీఆర్ దార్శనికత తో స్థాపించిన టీఆర్ ఎస్ పార్టీ జనం తీర్పుకోసం అధినేత నిర్ణయం తో ఎన్నికల్లో పాల్గొంది. అధినేత నిర్ణయం మేరకు 2001 జూలై 3 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి టీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను నిలిపింది. టీ ఆర్ ఎస్ పార్టీకి తెలంగాణ సమాజం బ్రహ్మరథం పట్టింది. ఆ ఎన్నికల్లో 82 మంది టీ ఆర్ ఎస్ జెడ్పీటీసీలు జయకేతనం ఎగురవేశారు. ఆ ఎన్నికల్లో నర్సంపేట, నల్లబెల్లి స్థానం నుంచి జెడ్పీటీసీ గా నర్సంపేట మాజీ ఎంఎల్ఏ నాడు పోటీ చేసినారు. ఆ ఎన్నికల్లో పెద్ది విజయం సాధించారు. కాగా..ఆ సందర్బంలో క్లాత్ మీద బ్రష్ తో రాయించిన ఎన్నికల ప్రచార బ్యానర్ ను, పార్టీ 25 ఏండ్ల సిల్వర్ జూబ్లీ వేడుకల నేపథ్యంలో.. సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కె చంద్రశేఖర్ రావు చేత పునరావిష్కరణ చేయించారు. ఆనాటి పార్లమెంటరీ ఉద్యమ పంథా పోరాట జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇతర పార్టీ నేతలు. కాగా...నాటి బ్యానర్ ను భద్రపరిచి ఉద్యమ సందర్భాన్ని మరోసారి స్మరించుకునేలా చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి బృందాన్ని అధినేత కేసీఆర్ అభినందించారు. రజతోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ సీనియర్ నేత గ్యాదరి బాలమల్లు,తదితర ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు పాల్గొన్నారు...

# అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితితులలో ఉపేక్షించేది లేదు








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ మున్సిపల్ మేడ్చల్ జిల్లా : దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల పై కొరడా జూలిపించిన మున్సిపల్ అధికారులు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కె ఎస్ ఆర్ టౌన్ షిప్ తో పాటు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నటువంటి అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన మున్సిపల్ కమిషనర్ నాగమణి,టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీదేవి మరియు సిబంది పాల్గొన్నారు. ఇక పై అక్రమ నిర్మాణం చేపడితే సహించేదు అని తేల్చి చెప్పిన మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు. ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేత పై ప్రజలు,కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశా లకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలి: సీఐటీయూ



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించే హామీలను అమలు చేయాలని,కనీస వేతనం రూ రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ క్రిష్ణ ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అనేక ఆందోళన లు ఫలితంగా కమిషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తామని,మట్టి ఖర్చులకు రూ.50 వేలు ఇస్తామని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని, సెలవులు ఇస్తామని,టార్గెట్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని అన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశావర్కర్సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని ఏఎన్ఎం శిక్షణ పూర్తిచేసిన ఆశా లకు ఏఎన్ఎం పోస్టులలో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని వైటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని, ఆశలకు డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి, నాగమణి, తిరుపతమ్మ,విష్ణు కుమారి,మంగ,చిలకమ్మా,సునీత పాల్గొన్నారు.

# సమస్యల నిలయాలు.. కాలనీలు

భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి మానవుడు జీవించాలంటే కూడు, గుడ్డ, నీరు కనీస అవసరాలుగా ఉన్నాయి. అయితే ఇవి నేటికీ అందని ద్రాక్షగానే ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా, ప్రజా ప్రతినిధులు ఏలుతున్నా మనిషి జీవన స్థితిగతులు మాత్రం మారడం లేదు. ఫలితంగా పాలకుల నిర్లక్ష్యానికి ఎన్నో నిరుపేద కుటుంబాలు సమస్యలే వారి ఆవాసాలుగా జీవనం సాగిస్తున్నారు. ఎవరికి చెప్పినా.. ఎన్నిసార్లు తిరిగినా.. పట్టించుకునే నాధుడే లేకపోవడంతో బరువెక్కిన గుండెతో కాలం గడుపుతున్న నిరుపేదలకు సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర భరోసా నింపింది. ఈ నేపథ్యంలో నిరుపేదలు సైకిల్ యాత్ర బృందానికి సమస్యలు ఏకరువు పెట్టి కన్నీరు మున్నీరుగా విలపించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామంటూ ప్రజా చైతన్య సైకిల్ యాత్ర బృందం మనోధర్యాన్ని నింపింది. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ అండగా ఉంటామంటూ భరోసానిచ్చింది.జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్లు, ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు, ఇళ్ల పట్టాల సమస్యలపై ఈ నెల 8 నుంచి 16వ తేదీ వరకూ సిపిఎం జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య సైకిల్ యాత్ర చేపట్టింది. పది రోజులపాటు సాగిన ఈ యాత్ర 20 మండలాలు, 6 పట్టణాలు సుమారు 80 గ్రామాల్లో 130 కిలోమీటర్లకు పైగా సాగింది. సైకిల్ యాత్ర దళ నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ సారథ్యంలో మరో 15 మంది నాయకులు బృందంగా ఏర్పడి జిల్లా నలుమూలలు తిరిగి సమస్యలపై అధ్యయనం చేశారు. అడుగడుగునా పేదలు బృందం వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకులో 20,784 టిడ్కో గృహాలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా కేవలం 8 వేల మందికి మాత్రమే వీటిని అప్పగించారు. అయితే ఇక్కడ నివాసముంటున్న వారు తాము సమస్యలతో సహవాసం చేస్తున్నమంటూ బృందం వద్ద వాపోయారు. తాగునీరు, డ్రెయినేజీ, మరుగుదొడ్లు, స్లాబ్ లీకేజీ, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు లేక ఇబ్బందులు పడడమే కాకుండా కనీసం బియ్యం అందించే వాహనాలు కూడా రావట్లేదంటూ కంటతడి పెట్టారు. మరి కొంతమంది తమకు గృహాలు కేటాయించకుండానే బ్యాంకు అధికారులు రుణాలు కట్టాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు రూ.500 కోట్లకుపైగా అప్పుల పాలయ్యారని సైకిల్ యాత్ర పర్సనల్‌లో తేలిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం నిర్మించుకున్న గృహాలకు బకాయిలు సైతం చెల్లించిన పాపాన పోలేదని ఆందోళన చెందారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రభుత్వ భూముల్లో తినీ తినక ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తుంటే కాలుష్యం, అభివృద్ధి పేరుతో అన్యాయంగా ఇళ్లను తొలగిస్తున్నారంటూ పాలకోడేరు, ఆకివీడు, కాళ్ల, ఉండి మండలాల నిరుపేదలు బృందం వద్ద వాపోయారు. వారి సమస్యలను బృందం సభ్యులు వింటూనే సమస్యలపై వ్యక్తిగత దరఖాస్తులు స్వీకరించారు. ప్రధానంగా రేషన్‌కార్డులు, డ్రెయినేజీ, తాగునీరు, రోడ్లు, పెన్షన్లు, శ్మశానవాటిక వంటి సమస్యలను తీసుకొచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్ నిరుపేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా పంచాయతీ అధికారి అరుణశ్రీ, నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు, యలమంచిలి తహాశీల్దార్, చించినాడ గ్రామ కార్యదర్శులతో ఫోన్ ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయితే జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్ర ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి సిపిఎం ఈ నెల 17న భీమవరం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా చేపట్టింది. లబ్ధిదారులు నిరుపేదల సమస్యలపై వ్యక్తిగత వినతులు, విజ్ఞాపనలను కలెక్టర్ చదలవాడ నాగరాణికి అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ ధర్నాకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం హాజరు కానున్నారు. జిల్లా నలుమూల నుంచి వేలాది మంది ధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని



సిపిఎం పిలుపునిచ్చింది.మనుషులుగా గుర్తించడం లేదు.. కోనేటి మరియమ్మ, జయంతి కాలనీ, తణుకు నాకు భర్త లేదు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మా నాన్నకు కళ్లు లేవు. వీళ్లని చూసుకుంటూ ఇళ్లల్లో పాచి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఉ ండటానికి కనీసం ఇల్లు లేదు. ఎంతోమందికి సమస్యను చెప్పినా పట్టించుకోలేదు. చచ్చేలోపు అయినా మా బతుకులు మారతాయో లేదో అని భయమేస్తోంది. కనీసం మమ్మల్ని మనుషులుగా కూడా గుర్తించట్లేదు.పట్టా ఇచ్చారు.. స్థలం కేటాయించలేదు ఆకుల రమణ , ఇరగవరం మాకు 2012లో ఇంటి పట్టా ఇచ్చారు. ఇంతవరకూ స్థలం కేటాయించలేదు. అద్దె ఇంట్లో ఉంటున్నాం. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దయచేసి మాకు కేటాయించిన స్థలాన్ని చూపిస్తే మేము ఇల్లు కట్టుకుంటాం. పిల్లలతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. మా గోడు పట్టించుకుని సమస్య పరిష్కరించాలి. సమస్యలు పట్టించుకోవడం లేదు.. గ్రంధి సోమ అయ్యప్ప, వడలి2019లో 123 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇక్కడ నాతో పాటు 40 మందికిపైగా ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాం. ఏళ్లు గడుస్తున్నా కనీసం సౌకర్యాలు కల్పించలేదు. రోడ్డు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఎవరూ పట్టించుకోకపోవడంతో తలో రూ.4 వేలు వేసుకొని రోడ్డుపై ఇసుక వేసుకున్నాం. డ్రెయినేజీ లేక వర్షం వస్తే మోకాళ్లలోతు నుంచి నడిచి వెళ్లాల్సి వస్తుంది. తాగునీరు రాకపోవడంతో దూర ప్రాంతం వెళ్లి తాగాల్సి వస్తుంది. పెన్షన్ కోసం ముప్పు తిప్పలు పెడుతున్నారు జనిపల్లి నాగమణి, సిద్ధాంతంగతేడాది నా భర్త ప్రమాదంలో మృతి చెందాడు. ముగ్గురి కుమార్తెలకు పెళ్లిళ్లు చేసి ఒంటరిగా జీవిస్తున్నాను. గతంలో నా భర్తకు పింఛను వచ్చేది. ఆయన చనిపోయిన తర్వాత ఆ ఫించను నాకు ఇవ్వమని అడిగిన ఇవ్వట్లేదు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఉపయోగం లేకుండా పోయింది. ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు. నాకు పింఛను ఇప్పించాలని కోరుతున్నాను.పాలకుల నిర్లక్ష్యం నిరుపేదలకు శాపం జెఎన్‌వి.గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి, భీమవరంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో జిల్లా ప్రజల సమస్యలపై ఏకరువు పెట్టారు. వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఎన్నో ఏళ్ల నుంచి సమస్యలతో సహవాసం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిపోతున్నా, ప్రజా ప్రతినిధులు వస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇది అత్యంత దారుణం. స్వతంత్ర దేశంలో బతుకుతున్నామా లేక బ్రిటీష్ కాలంలో ఉన్నామా అనేది అనుమానంగా ఉంది. దీనంతటికీ కారణం పాలకుల నిర్లక్ష్యమే నిరుపేదలకు శాపంగా మారింది. ప్రజల ఓట్లతో గెలిచి వారి సమస్యలను పెడచెవిన పెట్టి వ్యక్తిగత ఆర్థిక స్వలాభం కోసం పాకులాడడం ఎంతవరకూ సమంజసం. సైకిల్ యాత్ర దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. సమస్యలపై ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి పోరుబాటకు సిద్ధమవుతాం.

# రాజధాని కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని నిర్మాణ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సిఐటీయు రాజధాని నేతలు సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ.. ఏపీ రాజధాని అమరావతిలోని అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, హైకోర్టు, రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న ఫిబ్రవరి నెల జీతాన్ని వెంటనే చెల్లించాలని కమిషనర్‌ను కోరారు. రాజధాని అమరావతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం.. రాజధానిలో పని చేస్తున్న కార్మికుల బ్రతుకులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మార్చి 17వ తేదీ వచ్చినా ఇప్పటివరకు అసెంబ్లీ, సచివాలయం, రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోతే కుటుంబాలను ఎలా గడుస్తాయి..?అని ప్రశ్నించారు. రాజధాని కార్మికులకు ఏ రోజు జీతాలు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రమంతా పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులకు 21 వేల రూపాయలు జీతం ఇస్తూ.. రాజధాని అమరావతి, అసెంబ్లీలో, సచివాలయం, హైకోర్టు, గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాత్రం రూ.12,000 మాత్రమే చెల్లిస్తున్నారని, ఏమిటి వివక్షత అని బాబురావు ప్రశ్నించారు? ఇస్తున్న



అరకొర జీతం కూడా ఏ నెలకు ఆ నెల సక్రమంగా చెల్లించకుండా కార్మికుల కుటుంబాలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సచివాలయంలో, రాజధాని గ్రామాల్లో కార్మికుల సంఖ్య తగ్గిపోవడంతో ఉన్న కార్మికులపై పని భారం పడి కార్మికుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధానిలోని పేదలకు ఇచ్చే సామాజిక పెన్షన్‌ను గత ప్రభుత్వం 4,000 మంది కార్మికులకు నిలిపివేసిందని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిపివేసిన పెన్షన్‌ను పునరుద్ధరిస్తామని చెప్పి, ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా, నిలిపివేసిన సామాజిక పెన్షన్ కార్మికులకు ప్రభుత్వం పునరుద్ధరించలేదన్నారు. రాజధాని కార్మికులకు సామాజిక పెన్షన్ ఇవ్వరు? జీతాలు తక్కువ ఇస్తూ ఎక్కువ పని చేపిస్తారు, జీతాలు పెంచరు.. జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడితే రాజధానిలోని అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు ,రాజధాని గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులు ఏ విధంగా బతుకుతారు..? అనిప్రశ్నించారు. రాజధానిలో 50 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లుగా ప్రభుత్వం చెప్పడం సంతోషకరమైనప్పటికీ , ఆ రాజధానిలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచేందుకు, కార్మికులకు సక్రమంగా జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సిఆర్‌డిఏ అధికారులు స్పందించి రాజధానిలోని అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులకు 21 వేల రూపాయలకు జీతం పెంచాలని,ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించాలని, కార్మికులకు నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్ పునరుద్ధరించాలని బాబురావు, నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవి, ఎం. భాగ్యరాజు కార్మిక సంఘం నాయకులు బుజ్జి, శ్రీలత, చిట్టిబాబు, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారికి వెండి కిరీటం అందజేత

ఆలమూరు (కోనసీమ) : నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని పెదపళ్ళ గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన జాస్తి వంశీకులు వెండి కిరీటాన్ని అందజేశారు. రూ. 2.7 లక్షలు విలువైన వెండితో రూపొందించిన ఈ కిరీటాన్ని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి విగ్రహానికి అలంకరింపచేశారు. కీ. శే జాస్తి సుబ్బన్న, లక్ష్మి నరసమ్మ, సూరన్న, సత్యవతి, శ్రీరాములు సూరమ్మ దంపతులు, వారసులు అందరూ కలిసి ఈ కిరీటాన్ని తయారు చేయించారు. దీంతో వెండి కిరీటాన్ని బహూకరించడానికి ప్రత్యేక కఅషి చేసిన దాత జాస్తి భాస్కరరావుకు జనసేన నాయకులు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు, రైతు ఉత్తమ సేవ అవార్డు గ్రహీత గారపాటి శ్రీనివాస్ చౌదరి, జాస్తి కుటుంబ సభ్యులను అభినందించి, సత్కరించారు.


# అబ్బా నభా ఆ కొంటె చూపుతో పడేశావ్




సుదీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే మంచి పేరును దక్కించుకుంది. అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న హీరోయిన్ ఇండస్ట్రీకి దొరికింది అంటూ చాలా మంది ఆ సమయంలో ఆమెపై ప్రశంసల వర్షం కురిపించడం జరిగింది. ఆ సినిమా తర్వాత తెలుగు లో వరుసగా ఆఫర్లు వచ్చాయి. చిన్నా చితకా ఆఫర్లు చేస్తున్న సమయంలో డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ దక్కింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ ఉన్నా కూడా ఈమె డామినేషన్ క్లీయర్ గా కనిపించింది. ముద్దుగుమ్మ నభా ఇస్మార్ట్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత రవితేజ తో కలిసి నటించే అవకాశం దక్కించుకుంది. అంతే కాకుండా సోలో బ్రతుకే సో బెటర్ ఇంకా అల్లుడు అదుర్స్.. మాస్ట్రో ఇలా పలు సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంది. కానీ సక్సెస్ అవ్వలేక పోయింది. దాంతో ఈ మధ్య ఆఫర్లు రావడం లేదు. అయినా కూడా ఈ అమ్మడి సోషల్ మీడియా జోరు మాత్రం కంటిన్యూ అవుతోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అలా ఓర కంట చూస్తూ.. నాలుక బయటకు పెట్టి కవ్విస్తున్న ఈఅమ్మడిని చూస్తూ ఎవరికైనా కూడా బాబోయ్ అనిపించాల్సిందే. కొంటె చూపుతో ఈ అమ్మడు పడేస్తోంది అంటూ ఈ ఫోటో కు తెగ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ పోటో తెగ వైరల్ అవుతోంది.

# 'పాపతో పైలం'.. మాస్ ఐటమ్ సాంగ్ తో మొదలైన మ్యూజికల్ 'హంట్'..!

నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ స్పెషల్ యాక్షన్ థ్రిల్లర్ "హంట్". 'గన్స్ డోన్ట్ లై' అనే ట్యాగ్ లైన్ తో రూపొందుతున్న ఈ సినిమాలో అతను యాక్షన్ ప్యాక్డ్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నాడు. ఇందులో 'ప్రేమిస్తే' భరత్ – సీనియర్ నటుడు శ్రీకాంత్ మేకా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'హంట్' ప్రచార చిత్రాలు మరియు టీజర్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాలోని 'పాపతో పైలం' అనే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోని లాంచ్ చేయడంతో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'పాపతో పైలం' అనేది ఎనర్జిటిక్ ఐటమ్ నంబర్ అని చెప్పాలి. ఇందులో క్రాక్ బ్యూటీ అప్సర రాణి ఐటమ్ భామగా ఆడిపాడింది. సుధీర్ బాబుతో పాటుగా శ్రీకాంత్ మరియు భరత్ కూడా ఈ పాటలో కనిపించారు. మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్ ఎనర్జిటిక్ కంపోజిషన్ లో వచ్చిన ఈ డ్యాన్స్ నంబర్ మాస్ ని బాగా ఆకట్టుకుంటోంది. సింగర్స్ మంగిలి మరియు నకాష్ అజీజ్ తమదైన శైలిలో హుషారుగా ఆలపించారు. గీత రచయిత కాసర్ల శ్యామ్ ఈ పాటకు లిరిక్స్ అందించారు. స్పెషల్ సెట్ లో షూట్ చేసిన ఈ పార్టీ సాంగ్ లో సుధీర్ మరియు అప్సర తమ స్టెప్పులతో డ్యాన్స్ ఫ్లోర్ ను కదిలించారు. భరత్ – శ్రీకాంత్ కూడా వీరికి సహకారం అందించారు. తన హాట్ హాట్ డ్యాన్సులతో భూమ్ బద్దల్ కొట్టే అప్సర.. ఈసారి పటాకా




సాంగ్ లో మాస్ స్టెప్స్ తో వేట సాగించింది. "హంట్" చిత్రానికి మహేష్ దర్శకత్వం వహిస్తుండగా.. భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. అరుల్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్ గా.. ప్రవీణ్ పూడి ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. ఇకపోతే 'ముంబై పోలీస్' అనే మలయాళ చిత్రానికి రీమేక్ గా "హంట్" తెరకెక్కుతోందని వార్తలు వస్తున్నాయి. 2013 లో పృథ్వీరాజ్ సుకుమారన్ – రెహమాన్ – జయసూర్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మిస్టరీ థ్రిల్లర్ సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు అదే చిత్రాన్ని సుధీర్ బాబు – శ్రీకాంత్ – భరత్ లతో రీమేక్ చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. 'హంట్' మేకర్స్ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. టీజర్ ని బట్టి చూస్తే నిజమే అనిపిస్తోంది. ఇటీవల కాలంలో మలయాళ రీమేక్స్ తెలుగులో బాగానే వర్కవుట్ అవుతున్నాయి. మన నేటివిటీ మరియు తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి హిట్టు కొడుతున్నారు. 'ప్రేమమ్' చిత్రాన్ని తెలుగుకు తగ్గట్టుగా తీసి డైరెక్టర్ చందూ మొండేటి సూపర్ హిట్ అందుకున్నాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ సహకారంతో 'భీమ్లా నాయక్' సినిమాని తెరకెక్కించి సాగర్ కె చంద్ర పర్వాలేదనిపించాడు. లేటెస్టుగా వచ్చిన 'గాడ్ ఫాదర్' సినిమా కూడా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. దర్శకుడు మోహన్ రాజా చేసిన చేంజెస్ తెలుగు ఆడియన్స్ ని ఆకట్టుకున్నాయి. సుధీర్ బాబు "హంట్" సినిమా కూడా మలయాళ రీమేక్ అయితే.. తెలుగుకు తగ్గట్టుగా మార్పులు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఒరిజినల్ లో లేని విధంగా 'పాపతో పైలం' వంటి మాస్ ని ఆకట్టుకునే డ్యాన్స్ నంబర్ ని పెట్టారు. మరి త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## లైంగిక అవయవం గుండె లేదా మెదడు లాంటిది!


కథల విషయంలో ప్రయోగం చేయాలంటే బాలీవుడ్ యువహీరో ఆయుష్మాన్ ఖురానా తర్వాతే. విక్కీ డోనర్ మొదలు నేటి రిలీజ్ డాక్టర్ జి వరకూ అతడు ఎంచుకున్న దారి వేరు. ఇప్పుడు మేల్ గైనకాలజిస్ట్ పాత్రలో అతడు మరో ప్రయోగం చేసాడు. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కథానాయిక. ప్రస్తుతం టీమ్ ప్రచారంలో బిజీబిజీగా ఉంది. ఓ ఇంటర్వ్యూలో రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. డాక్టర్ జి మూవీ ప్రారంభం నుండి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ సినిమా కాస్టింగ్ కథాంశం సహా ప్రతిదీ చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా దాని కథ లో మ్యాటర్ ప్రతిసారీ చర్చకు వస్తోంది. భారతదేశంలో మగ గైనకాలజిస్ట్ పాట్లు ఎలా ఉంటాయనేదే ఈ సినిమా కాన్సెప్ట్. ఇది ఒక రకంగా యుక్తవయస్కుల లోగుట్టును ధైర్యంగా వివరించే ప్రయత్నం.



ఆయుష్మాన్ ఖురానా– రకుల్ జంటగా నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అందాల కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. యుక్తవయసులో మగ గైనకాలజిస్ట్ వద్దకు వెళ్లడానికి సిగ్గుపడ్డట్లు వెల్లడించింది.

# నివాస్ న్యూస్ సినిమా

# బ్లాక్ బికినీలో భగభగ మరిగించిన రష్మిక



గత కొద్దిరోజులుగా రష్మిక మందన ఒంటరి దీవుల విహారం సంచలనంగా మారింది. అయితే ఈ విహారం ఒంటరిగానా జంటగానా? అనేదే అందరి సందేహం. అక్కడ ఒంటరిగా విహారం చేయడం లేదని తనతో పాటే ఒక ప్రముఖ యువహీరోతో జంటగా షికార్ చేస్తోందని గుసగుసలు వేడెక్కిస్తున్నాయి. అతడు ఉపయోగించిన సన్ గ్లాసెస్ నే తాను కూడా ధరించడంతో బాలా కుమారి ఇట్టే దొరికిపోయింది. విమానాశ్రయంలో వెళ్లేప్పుడు విడివిడిగా కనిపించినా మాల్దీవుల నుంచి లోన్ లీ ఫోటోలు షేర్ చేసినా కానీ ప్రస్తుతం ఈ భామ వ్యవహారాలపై ఎవరికీ నమ్మకం కుదరడం లేదు. ఎవరి సందేహాలు వాళ్లకు ఉన్నాయి. రష్మిక నుండి విటమిన్ సీ రోజువారీ మోతాదుకు సంబంధించిన టోన్డ్ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. రష్మిక గత వారం మాల్దీవుల బీచ్ నుంచి అరుదైన ఫోటోలను షేర్ చేస్తోంది. కొద్దిసేపటి క్రితం మరో రెండు ఫోటోలను పోస్ట్ చేసింది. రష్మిక నల్లటి టూ–పీస్ లో ధడ పుట్టించింది. బికినీ బాడీని కవరప్ చేస్తూ పైన నార చొక్కా ధరించింది. ఎండలో అందమైన అల్లికతో ఉన్న హ్యాట్ ని ధరించింది. వీటన్నిటికీ మించి రష్మిక అలా కాలిపై కాలు వేసుకుని కూచున్న తీరు యువతరాన్ని ఆకర్షించింది